క్లుప్తంగా

నేడు మాచునూరులో ఎన్నికల ప్రచారం

పెండ్లిమర్రి : మండలంలోని మాచునూరు గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహించే ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని ఆయన కోరారు.

రెచ్చగొట్టే పోస్టులు చేస్తే కేసులు నమోదు చేస్తాం

కమలాపురం : రాష్ట్ర ఎన్నికల నియమావళి ప్రకారం, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోషల్ మీడియాలో ఒక పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరో పార్టీ నాయకులు, కార్యకర్తలను కించపరిచే, రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే క్రిమినల్ కేసులు పెడతామని ఎస్ఐ హృషికేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఎవరైన రాజకీయ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియాలో ఒకరిని మరొకరు కించపరచడం, రెచ్చగొట్టడం, అభ్యంతరం వ్యక్తం చేసే విధంగా పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సోషల్ మీడియాలో పెట్టే పోస్టులకు పూర్తి బాధ్యత అడ్మిన్‌లదేనని ఆయన అన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

వల్లూరు : మండలంలోని కొప్పోలు గ్రామ పంచాయతీ పరిధిలోని కొప్పోలు, పుత్తచిన్నాయపల్లె, గొల్ల ఓబాయపల్లె గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వైఎస్‌ఆర్‌సీపీ ఎన్నికల ప్రచారం జరుగుతుందని ఆ పార్టీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారుడు రాజోలు వీరారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. మండలంలోని వైఎస్‌ఆర్‌సీపీకి చెందిన ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు పాలూరులో ఎన్నికల ప్రచారం

తొండూరు : మండలంలోని పాలూరు, యాదవవారిపల్లె గ్రామాల్లో గురువారం వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తొండూరు మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డిలు తెలిపారు. గురువారం సాయంత్రం 3 గంటల నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని, మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

పార్టీ విజయం కోసం కృషి చేయండి

ముద్దనూరు : వైఎస్సార్‌సీపీ విజయం కోసం మండల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం మండల నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఎంపీ పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే ఎం.సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డిలతో కలసి ఎంపీ గ్రామ పంచాయతీల వారీగా నాయకులను, కార్యకర్తలతో చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం కోసం కృషి చేయాలని ఎంపీ సూచించారు. అనంతరం మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్నేహితుడు దివంగత వైద్యులు బాలనారాయణరెడ్డి భార్య నాగమల్లమ్మ ఇంటికి వెళ్ళి వారితో మాట్లాడారు. సమావేశంలో ఎంపీపీ ప్రదీప్‌కుమార్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణుల ఆధ్వర్యంలో చెవిలో చీము కారుట, చెవినొప్పి, చెవిలో శబ్దములు, చెవిలో కర్ణబేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్ఫెక్షన్, మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, చెవి, ముక్కు, గొంతునకు సంబంధించిన అనేక సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్స్, మొటిమలు, బొల్లి, పెదాలు, నోట్లో పొక్కులు, సలిపిరి, తల్లి(అమ్మవారు), సభ్యం (శోభి), మాగురు (మంగు), అలర్జీ, ఆనెలు, కాళ్ల పగులుట, పులిపిర్లు, పేను కొరుకుట, జుట్టు రాలుట, గోర్లు పుచ్చుట, ముఖం మీద మచ్చలు, చర్మంపై టీబీ, మచ్చలు, కుష్టు, ఇతర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు


పులివెందులలో కోదండ రామస్వామిని దర్శించుకుంటున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి


పులివెందులలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు


వేంపల్లెలో ఊరేగింపులో సీతారాముల ఉత్సవమూర్తులు


చక్రాయపేట : కల్యాణ వేడుకలను నిర్వహిస్తున్న వేద పండితులు


యర్రగుంట్ల : వేంపల్లి రోడ్డులోని రామాలయంలో కల్యాణం నిర్వహించిన దృశ్యం


జమ్మలమడుగులో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు


లింగాల : అంబకపల్లెలో గ్రామోత్సవంలో కోలాటం నిర్వహిస్తున్న దృశ్యం


చెన్నూరులో కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం


వల్లూరు : కోలాట ప్రదర్శన

పులివెందుల టౌన్ : పట్టణంలోని వాడ వాడలా శ్రీరామనవమి వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని భద్రాది రామాలయం (గీతామందిరం)లో సీతారాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరిగుట్ట రామాలయం, రీడింగ్‌రూమ్ వీధిలో ఉన్న రామాలయంలో సీతారాముల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు పానకం, వడపప్పు ప్రసాదాన్ని పంచిపెట్టారు. నగరిగుట్ట రామాలయంలో సీతారాముల కల్యాణాన్ని అర్చకులు మురళీ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ ఆలయంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డితోపాటు స్థానిక నాయకులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో వారికి గౌరవ సత్కారం చేశారు. అలాగే పెద్దరంగాపురం గ్రామంలో రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం గ్రామ పొలిమేర ప్రాంతాల్లోని పొలాల్లో గ్రామపెద్దలు కలిసి కుందేలు పారువేట కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు.

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో రామాలయ, ఆంజనేయస్వామి దేవాలయాల్లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీరామనవమి కావడంతో భక్తులు ఉదయాన్నే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం సీతారామ విగ్రహాలను ఊరేగించారు. అలాగే బ్రాహ్మణపల్లె రోడ్డులోని శ్రావణ్ సూపర్ మార్కెట్ నందు 30 అడుగుల రాముని ఫ్లెక్సీని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి పానకం, వడపప్పును పంపిణీ చేశారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. భక్తులు ఉదయాన్నే స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి గ్రామాల్లో ఉన్న రామాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామోత్సవాలు వైభవంగా నిర్వహించారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : పట్టణంలోని నేతాజీనగర్‌లో ఉన్న శ్రీకోదండరామస్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. భారీగా మహిళలు తరలివచ్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రామాలయాల్లో సీతారాముల కల్యాణోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. అంబకపల్లె గ్రామంలో నెల్లూరు నుంచి వచ్చిన కోలాట బృందం అలరించింది. మండలంలోని అన్ని గ్రామాల్లో పానకం వడపప్పు భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను అందుకున్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మండలంలోని శ్రీరామాలయాలలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. పట్టణంలోని నడివూరు, వేంపల్లి రోడ్డులోని రామాలయంలో, క్రాంతినగర్, ఆర్టీపీపీ, చిలంకూరులతో పాటు అన్ని గ్రామాలలోని ఆలయాలలో నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులకు అన్నదానంతోపాటు పానకం, పెసరపంపును పంపిణీ చేశారు.

వేంపల్లెలో..

వేంపల్లె : మండలంలోని పాతపేట రామాలయంలో ఎద్దుల రామచంద్ర ఆధ్వర్యంలో శ్రీరాముని కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వేంపల్లెలో ఉన్న అన్ని రామాలయాల్లో శ్రీవృషభాచలేశ్వర భజన బృందం వారు భజన కార్యక్రమాలు నిర్వహించారు. సీతారాముల ఉత్సవమూర్తులను గ్రామపురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం భక్తులకు పానకం, వడపప్పు పంచిపెట్టారు.

కమలాపురంలో..

కమలాపురం : కమలాపురంతో పాటు మండలంలోని కె.అప్పాయపల్లె, గంగవరం, విభరాపురం, సంబటూరు, కంచ్నగారిపల్లె, కుంట, కోగటం, పెద్ద చెప్పలి, పందిళ్లపల్లె, ఎర్రగుడిపాడు, నల్లింగాయపల్లె, రాజుపాళెం, మీరాపురం, ఆర్‌ఎస్ రోడ్డులో, కృష్ణానగర్‌లో, ఎండీఓ కాలనీ రామాలయంతో తదితర గ్రామాలలో నవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. సీతారాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వాముల వారిని ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసి గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు.

తొండూరులో..

తొండూరు : మండల పరిధిలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రామాలయం, శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొండూరు పాటిమీద ఆంజనేయస్వామి దేవాలయంలో మండలంలోని తొండూరు, మల్లేల, కోరవానిపల్లె, బూచుపల్లె, ఇనగలూరు, తుమ్మలపల్లె, తేళ్లూరు, సైదాపురం తదితర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండల కేంద్రంతో పాటు గురిజాల, తదితర గ్రామాల్లో మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తూరు శ్రీకోదండరామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలో పలు ప్రాంతాల్లోని శ్రీరామ ఆలయాలలో కల్యాణం ఘణంగా నిర్వహించారు. చక్రాయపేటలో వెలసిన శ్రీవేంకటేశ్వర, రాచరాయస్వామి ఆలయాల ఆవరణంలో, ఆంజనేయపురంలోని కోదండ రామాలయం వద్ద, నాగలగుట్టపల్లె వద్ద వెలసిన దశరథ మహారాజు ఆలయం వద్ద సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయాల వద్ద అన్న ప్రసాద సంతర్పణ చేశారు. వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : శ్రీరామ నవమి పర్వదిన వేడుకలను మండలంలో వాడవాడలా వైభవంగా నిర్వహించారు. రామాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. యామవరం, రాజులగురువాయిపల్లె గ్రామాల్లో వైభంగా శ్రీసీతారాముల కల్యాణ వేడుకలు నిర్వహించారు.

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక సీతారామనామ సంకీర్తన క్షేత్రంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని శ్రీమాన్ సీహెచ్ వరదరాజన్(రాజేష్‌స్వామి), ప్రధాన ఆలయ అర్చకులు జయకృష్ణశర్మలు వైభవంగా నిర్వహించారు. 41 మంది కళ్యాణ దంపతులు ముందు భాగంలో ఆసీనులయ్యారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. రామాలయం నుంచి ఆంజనేయస్వామి జెండాలను ఊరేగింపు నిర్వహించారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని కనపర్తి గ్రామంలో బండలాగుడు పోటీలను ప్రారంభించారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని పలు గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దపుత్త, కొప్పోలు, దుగ్గాయపల్లె, వెంకటాపురం వీవర్స్ కాలనీ, పైడికాలువలలోని ఆలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు. రాత్రి గ్రామోత్సవంలో చెక్కభజన, కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు


పులివెందులలో అగ్నిప్రమాదాలపై డెమో నిర్వహిస్తున్న అధికారులు

కమలాపురం : పెద్ద పెద్ద భవనాలు, పై అంతస్థుల్లో అగ్ని ప్రమాదాలు జరిగితే జాగ్రత్తలు పాటించి వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఎస్ఎఫ్ఓ శివ శంకర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి జరుగుతున్న అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక సీహెచ్‌సీలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వాటిని ఎలా ఎదుర్కోవచ్చని డెమో చేసి అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఓ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు 108కు ఏలా ఫోన్ చేస్తారో అగ్ని ప్రమాదాలు జరిగినపుడు 101కు కాల్ చేయాలన్నారు. చిన్న చిన్న జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాలను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల రూరల్ : అగ్నిప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఫైర్‌స్టేషన్ ఇన్‌చార్జి సీఐ రామకృష్ణ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని శ్రీసాయి హెచ్‌పీ గ్యాస్ గోడౌన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి గోడౌన్ దగ్గరకు వెళ్లి అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వచ్చినప్పుడు ఫైర్‌ఫాక్స్ ఏ విధంగా ఉపయోగించాలని డెమో ద్వారా తెలియజేశారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు రూరల్ : గ్యాస్ సిలిండర్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి రోజు రాత్రి సమయంలో రెగ్యులేటర్‌ను ఆఫ్ చేసి పడుకోవాలని అగ్నిమాపకశాఖాధికారి సత్యంరెడ్డి తెలిపారు. మంగళవారం ప్రొద్దుటూరు రహదారిలో నున్న భారత్ గ్యాస్ గొడౌన్ వద్ద అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా అరికట్టాలి అనే అంశంపై అవగాహన కల్పించారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి టీడీపీ శ్రేణులు

వీరపునాయునిపల్లె : మండలంలోని పాయసంపల్లె గ్రామానికి చెందిన పలువురు టీడీపీ శ్రేణులు బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎస్.రవీంద్రారెడ్డి, రాజారెడ్డి, కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కందుల రామకృష్ణారెడ్డి తదితరులను ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రమ్యతారెడ్డి, మైనింగ్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మహేంద్రారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, రమ్యతారెడ్డి

సంస్కృతి సంప్రదాయాల సమాహారం శిల్పారామం


శిల్పారామంలో నృత్య ప్రదర్శనలో చిన్నారులు


వైఎస్సార్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో నృత్య ప్రదర్శనలో చిన్నారులు

పులివెందుల టౌన్ : సంస్కృతి సంప్రదాయాల సమాహారం శిల్పారామం అని ఏఓ సుధాకర్ తెలిపారు. పట్టణ శివార్లలోని శిల్పారామంలో బుధవారం శ్రీరామనవమిని పురష్కరించుకుని సందర్శకులకు పానకం, వడపప్పు పంపిణీ చేశారు. అనంతరం మదనపల్లె సూర్యడ్యాన్స్ అకాడమి మాస్టర్ సూర్య చిన్నారులతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అలాగే డాక్టర్ వైఎస్సార్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో సాయంత్రం శ్రీరామనవమి పండుగను పురష్కరించుకుని పానకం, వడపప్పు పంపిణీ చేశారు. విజయవాడ ఎక్సలెంట్ ఇన్‌స్టిట్యూట్ నాగార్జున (ఇంగ్లీషుమీడియం) స్కూల్, పులివెందుల డ్యాన్స్ మాస్టర్ చిట్టి ఆధ్వర్యంలో చిన్నారులచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. జానపద, శాస్త్రీయ నృత్యాలతో పాటు సినీ గీతాలకు చేసిన నృత్యాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి


వీఎన్‌పల్లె : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు తెలుపుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, డాక్టర్ రమ్యతారెడ్డి


జమ్మలమడుగు : గూడెంచెరువులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి


వేంపల్లె : రామిరెడ్డిపల్లెలో ప్రచారం చేస్తున్న డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి


చక్రాయపేట : ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలను కోరుతున్న వైఎస్ కొండారెడ్డి, రోహన్ నాగిరెడ్డి


కొండాపురం : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

వీరపునాయునిపల్లె : రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరోసారి ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఆయన కూతురు డాక్టర్ రమ్యతారెడ్డిలు ప్రజలను కోరారు. మండలంలోని పాయసంపల్లె, కీర్తిపల్లె గ్రామాల్లో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించడంతో పాటు కరపత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుపై ఓటెయ్యాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సర్పంచు సరోజినీదేవి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీర ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మహేంద్రారెడ్డి, స్థానిక ఎంపీటీసీ రామాంజనేయరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలయ్య, మండల పరిశీలకుడు రాజుపాలెం జగన్‌మోహన్‌రెడ్డి, స్థానిక నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి సుమన్‌కుమార్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రాజారెడ్డి, శివారెడ్డి, చలమారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : మండలంలోని గూడెంచెరువు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారిన్ని నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోమారు గెలిపించి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని ఆయన ప్రజలను కోరారు. 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలోనికి రావడం కోసం 600 హామీలు ఇచ్చి ఒక్కటికూడా అమలు చేయలేదన్నారు. చేనేత కార్మికులకు ఏడాదికి రూ.24 వేలు వైఎస్సార్ నేతన్న నేస్తంతోపాటు, 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్ ఇచ్చారన్నారు. ప్రజలు వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు వెంకటరమణ, నాగేశ్వరరెడ్డి, సంజీవ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు రవికుమార్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం మండలంలోని రామిరెడ్డిపల్లె గ్రామంలో స్థానిక నాయకులు వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్న సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబులరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఎంపీటీసీ చంద్రఓబుల్‌రెడ్డి, సర్పంచ్ రాంప్రసాద్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రవిశంకర్‌రెడ్డి, రామనర్సింహారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నల్లగారి గంగిరెడ్డి, తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.


సీకేదిన్నెలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలోని మహాదేవపల్లె, బొజ్జావాండ్లపల్లెల్లో మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి మాజీ ఎమ్మెల్సీ సతీష్‌రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డితో కలసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. సీఎం జగనన్నను, ఎంపీ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని ప్రజలను కోరారు. చంద్రబాబుకు ఓట్లేస్తే మోసం చేసి ముంచుతాడన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శివప్రసాద రెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్ర, సుబ్బరాయుడు, జయప్ప, రామకృష్ణారెడ్డి, వెంకటరామి రెడ్డి, వై.సుబ్బరాయుడు, హనుమంతు, సంజీవయ్య, నరసింహులు పాల్గొన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : మండలంలోని చవ్వానాగాయపల్లె, యనమలచింతల గ్రామాల్లో ప్రొద్దుటూరు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత టీడీపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైఎస్ జగనన్నకే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ నాగేష్, మండల యూత్ కన్వీనర్ లక్ష్మికాంత్‌రెడ్డి, వేముడు, ప్రకాష్, ఖలీల్, ఉప మండల అధ్యక్షుడు విజయ్ భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని పెద్దకంపల్లి పంచాయతీ పరిధిలోని మద్దిమడుగు, గుర్రంగుంపు గ్రామాల్లో బుధవారం సీకేదిన్నె జడ్పీటీసీ సభ్యుడు పి.నరేన్ రామాంజనేయరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని, కడప పార్లమెంటు అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

కార్యక్రమంలో మండల కన్వీనర్ గుడా ప్రభాకర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.